ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
MHR TV
మెదక్ సంపుటి: 19 సంచిక : 60 ఆదివారం 02, నవంబర్ 2025 పేజీలు: 06 వెల: రూ.1
Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

## ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో భాగస్వామ్యంపై చర్చ

**స్టార్టప్స్, ఎడ్యుకేషన్, టెక్నాలజీ సెంటర్లలో పెట్టుబడులకు ఆహ్వానం**

**ఫ్రాన్స్ ప్రతినిధి బృందంతో పెట్టుబడుల విస్తరణపై చర్చ**

**తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కెనడా హైకమిషనర్‌ను కోరిన సీఎం**

**భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులను ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్‌కు వివరించిన సీఎం**

తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్, ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందాలు వేర్వేరుగా సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని ఆహ్వానించారు.కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందంతో జరిగిన సమావేశంలో ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో కెనడాతో భాగస్వామ్యంపై చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెనడా హైకమిషనర్‌కు వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్స్‌లో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందంతో జరిగిన సమావేశంలో, భాగ్యనగరంలో అమలవుతున్న ఫ్రాన్స్ ప్రాజెక్టులపై చర్చించారు. నగరంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి వారిని కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

---

### మియాపూర్‌లో అక్రమ నిర్మాణం..

# హైడ్రా కూల్చివేత



**మియాపూర్ సర్వే నంబర్ 100లో భారీ అక్రమ కట్టడం కూల్చివేత**

**సర్వే నంబర్లు మార్చి నిర్మాణం చేపట్టారని స్థానికుల ఫిర్యాదు**

**హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించి నిర్మాణం చేపట్టిన బిల్డర్లు**

**రంగంలోకి దిగిన హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు**

**కూల్చివేత ప్రాంతంలో భారీగా పోలీసుల మోహరింపు**

---


## కేటీఆర్‌పై కేసు పెట్టాలి..

కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ఆగ్రహం

ఎన్నికల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్

ప్రజలతో అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు వెల్లడించిన మంత్రి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం



03

---

### బీఆర్ఎస్ ఓటేస్తే..

## బీజేపీకి వెళ్లినట్లే

**ముస్లిం మైనార్టీ ఓటర్లు ఆలోచించాలి**

**నిరుద్యోగులకు ఆశ చూపించి మోసం**

**ఎన్డీఏ ప్రభుత్వానికి కేసీఆర్ మద్దతు**

**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**



02

---

## పంట పెట్టుబడి రుణాలు రీ షెడ్యూల్ చేయాలి

**తడిసినధాన్యం కొనుగోలు చేయాలి**

**విపత్కర పరిస్థితిని కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలి**

**రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి**



03

---

# అహ! నా పెళ్లంట సినిమా గుర్తుందా..?

**టీడీపీలో సుదీర్ఘకాలం పని చేసిన శ్రీనివాస్ నాయుడిని పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్న కేటీఆర్**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి**

**కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శ**



తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తీవ్ర విమర్శలు చేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అహ! నా పెళ్లంట సినిమాతరహాలో పరిస్థితులు ఉన్నాయని విమర్శించారు. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని ఎద్దేవా చేశారు. తులం బంగారం అని..

..మిగతా 2లో

---



03

### కాంగ్రెస్ పాలనపై

## బీజేపీ చార్జ్ షీట్

**ప్రధానంగా 7 అంశాలపై రూపకల్పన**

**పేదలపై భస్మాసురహస్తం**

**హామీల అమలుచేయకుండా ఏ ముఖంతో ఓట్లడుగుతున్నారు**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు**

---

## నేను రాజీనామా చేస్తా



**రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు**

**హైదరాబాద్‌కు రెండేళ్లలో ఏం చేశారో చెప్పాలని డిమాండ్**

**కంటోన్మెంట్‌లో అభివృద్ధి చూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్**

---

### నాకు ఎలాంటి బంధనాలు లేవు..

# నేను ఫ్రీ బర్డ్‌ని

**కరీంనగర్‌లో జాగృతి జనం బాట పాదయాత్రకు ప్రజల విశేష స్పందన**

**రైతులు, విద్య, వైద్యం, మైనారిటీల సమస్యలపై ప్రభుత్వాన్ని ఆక్షేపించిన కవిత**

**పర్యావరణ పరిరక్షణ, సామాజిక తెలంగాణ కోసం జాగృతి కట్టుబడి ఉందని హామీ**

**ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు, నేను ఫ్రీ బర్డ్‌ని : కవిత**

తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

కరీంనగర్ జిల్లా పరిధిలో జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. "సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం

..మిగతా 2లో



---

### రేవంత్ వ్యాఖ్యలు

## దేశ గౌరవాన్ని దెబ్బతీశాయి

**మన సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ అవమానించారన్న బండి**

**ఉగ్రవాదంపై మోదీ చర్యలను ప్రస్తావించిన బండి సంజయ్**

**సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్**



---

### దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన

# నేను దేశద్రోహినా?

**తనను దేశద్రోహి అనడంపై తీవ్రంగా స్పందించిన అజార్**

**కిషన్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరిక**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే బీజేపీ నన్ను టార్గెట్ చేస్తోందని ఆరోపణ**



02

## మియాపూర్‌లో అక్రమ నిర్మాణం..
# హైడ్రా కూల్చివేత

- మియాపూర్ సర్వే నంబర్ 100లో భారీ అక్రమ కట్టడం కూల్చివేత
- సర్వే నంబర్లు మార్చి నిర్మాణం చేపట్టారని స్థానికుల ఫిర్యాదు
- హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించి నిర్మాణం చేపట్టిన బిల్డర్లు
- రంగంలోకి దిగిన హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు
- కూల్చివేత ప్రాంతంలో భారీగా పోలీసుల మోహరింపు

తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఐదంతస్తుల భారీ అక్రమ నిర్మాణాన్ని అధికారులు కూల్చివేస్తున్నారు. సర్వే నంబర్ 100లో నిబంధనలకు విరుద్ధంగా వెలిసిన ఈ కట్టడంపై చర్యలు తీసుకునేందుకు హైడ్రా ప్రత్యేక బృందాలు ఈ ఉదయం రంగంలోకి దిగాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆ ప్రాంతంలో భారీగా పోలీసులను మోహరించారు. వివరాల్లోకి వెళితే, మియాపూర్‌లోని సర్వే నంబర్ 100లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేశారు. హెచ్ఎండీఏ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించి మరీ భారీ నిర్మాణాన్ని చేపట్టారు. అంతేకాకుండా, అధికారులను తప్పుదోవ పట్టించేందుకు సర్వే నంబర్లను మార్చి ఈ అక్రమ నిర్మాణాన్ని కొనసాగించారు. ఈ వ్యవహారంపై స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన హైడ్రా, హెచ్ఎండీఏ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్మాణం అక్రమమైనదని నిర్ధారించుకున్నారు. ఈ క్రమంలో ఇవాళ ఉదయం ప్రత్యేక యంత్రాలతో కూల్చివేత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో, పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు కొనసాగుతున్నాయి.



# నేను రాజీనామా చేస్తా

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శలు
- హైదరాబాద్‌కు రెండేళ్లలో ఏం చేశారో చెప్పాలని డిమాండ్
- కంటోన్మెంట్‌లో అభివృద్ధి చూపిస్తే రాజీనామా చేస్తానని సవాల్



తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

మాజీ మంత్రి, సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సంచలన సవాల్ విసిరారు.
శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోనే హైదరాబాద్ అద్భుతంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు గడుస్తున్నా, హైదరాబాద్‌కు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని ఆయన విమర్శించారు." జూబ్లీహిల్స్‌లో ఓటమి భయం పట్టుకోవడం వల్లే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు" అని తలసాని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే రేషన్ కార్డులు, బియ్యం ఆగిపోతాయంటూ ఆ పార్టీ నేతలు ప్రజలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలతో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేయించాలో బీఆర్ఎస్‌కు బాగా తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్‌లో గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే అని తలసాని ధీమా వ్యక్తం చేశారు. అత్యంత భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత అసెంబ్లీలో అడుగుపెడతారని ఆయన జోస్యం చెప్పారు.

# బీఆర్ఎస్ ఓటేస్తే.. బీజేపీకి వెళ్లినట్లే

- ముస్లీం మైనార్టీ ఓటర్లు ఆలోచించాలి
- నిరుద్యోగులకు ఆశ చూపించి మోసం
- ఎన్డీఏ ప్రభుత్వానికి కేసీఆర్ మద్ధతు
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

బీఆర్ ఎస్ కు ఓటేస్తే, బీజేపీకి వేసినట్లేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ముస్లీం మైనార్టీ ఓటర్లు ఆలోచించాలని ఆయన కోరారు. శనివారం ఆయన జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ...అహనా పెళ్లంట సినిమా టైటిల్ బీఆర్ ఎస్ కు సరిగ్గా సరిపోతుందన్నారు. సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు గతంలో ఉద్యోగాలు అంటూ మోసం చేశారన్నారు. కానీ తమ ప్రభుత్వం వచ్చాక నోటిఫికేషన్ల జాతర కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం మహిళలనూ అవమానించిందన్నారు. కేబినెట్ లో ఐదేళ్లు మహిళ మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ ఎస్ పార్టీదన్నారు. మరోసారి జూబ్లీహిల్స్ లో మోసం చేయాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. బీఆర్ ఎస్ తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీ హిల్స్ లో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందన్నారు.

## నాకు ఎలాంటి బంధనాలు లేవు..
# నేను ఫ్రీ బర్డ్‌ని

మొదటిపేజీ తరువాయి

అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉంది," అని కవిత తెలిపారు.
సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. "సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యత," అని అన్నారు. "తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలి," అని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. "రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీల గుర్తొచ్చాయా?" అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత, "ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం," అని తెలిపారు.



మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవీ రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు. "నేను తెలంగాణ ప్రజల బాణాన్ని. ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటాను," అని కవిత స్పష్టం చేశారు.

## దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన
# నేను దేశద్రోహినా?

- తనను దేశద్రోహి అనడంపై తీవ్రంగా స్పందించిన అజార్
- కిషన్ రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరిక
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే బీజేపీ నన్ను టార్గెట్ చేస్తోందని ఆరోపణ



తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనను "దేశద్రోహి" అనడంపై తెలంగాణ మంత్రి, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఈరోజు ఓ న్యూస్ ఛానల్‌తో మాట్లాడిన అజారుద్దీన్, కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?" అని అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి న్యాయస్థానం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, మాట్లాడటానికి మరే అంశం లేక బీజేపీ నేతలు పదేపదే పాత ఆరోపణలనే తిరగదోడుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకునే బీజేపీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు. కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని అజారుద్దీన్ ప్రశ్నించారు. "ఆయనకు కనీసం క్రికెట్ బ్యాట్ అయినా సరిగ్గా పట్టుకోవడం వచ్చా?" అంటూ ఘాటుగా విమర్శించారు. తన మంత్రి పదవి కేవలం ఆరు నెలల పాటేనని, త్వరలో ఎమ్మెల్సీ కాలేరని వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. ఈ విమర్శలన్నింటికీ కాలమే సరైన సమాధానం చెబుతుందని అజారుద్దీన్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై బీజేపీ చార్జ్ షీట్

- ప్రధానంగా 7 అంశాలపై రూపకల్పన
- పేదలపై భస్మాసురహస్తం
- హామీల అమలుచేయకుండా ఏ ముఖంతో ఓట్లడుగుతున్నారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

రాష్ట్రంలో 23 నెలల కాంగ్రెస్ పాలన వైఫల్యాలు, మోసాలపై బీజేపీ చార్జ్ షీట్ రిలీజ్ చేసింది. ఇందులో ప్రధానంగా 7 అంశాలను ప్రస్తావించంది. మహిళలకు మహా మోసం, పేదలపై భస్మాసుర హస్తం, బీసీల నోట్లో మట్టి, ఎస్సీ, ఎస్టీ లకు వంచన, యువత ఆశలు ఆవిరి, ఉద్యోగులు, ఉపాధ్యాయులపై ఉదాసీనత, భాగ్యనగరంపై నిర్లక్ష్యం వంటి అంశాలున్నాయి. ఈమేరకు నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు శనివారం చార్జ్ షీట్ ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్.. ప్రజలకు భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, అలాంటిది ఏ ముఖంతో ప్రజల దగ్గరికి వెళ్లి ఓట్లడుగుతున్నారని ప్రశ్నించారు. 2023 ఎన్నికల ముందు విడుదల చేసిన 60 పేజీల మేనిఫెస్టోలో 420 హామీలు చేశారని, మరో 13 ముఖ్య వాగ్ధానాలు ఉన్నాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారని, కానీ దాదాపు వెయ్యి రోజులైనా ఒక్క హామీ అమలు చేయలేదని ఫైరయ్యారు. సర్కార్ వైఫల్యాలను ప్రజల ముందు స్పష్టంగా పెడుతున్నామని, ప్రభుత్వం తన పనితీరు గురించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు, ఆరోగ్యశ్రీ బకాయిల కారణంగా రోగులు, అలాగే రుణమాఫీ కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల చదువులు ఆగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి, చివరకు ప్రజలే ప్రభుత్వాన్ని మాఫీ చేసే పరిస్థితి తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇస్తామని చెప్పి, కనీసం సైకిల్ కూడా ఇవ్వలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ఇదంతా కేవలం ఓట్ల కోసం వేసిన రాజకీయ నాటకం మాత్రమేనని అన్నారు. బీసీ డిక్లరేషన్ హామీలను సైతం ఓట్ల కోసం వేసిన వల అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జవాన్ల త్యాగాలు, జాతీయ భద్రత వంటి అంశాలపై చేసిన వ్యాఖ్యలను రాచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేతలు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాంచందర్ రావు డిమాండ్ చేశారు.




# అహ! నా పెళ్లంట సినిమా గుర్తుందా..?

మొదటిపేజీ తరువాయి

గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారు. గ్యారెంటీ కార్డులు ఇంటింటికి పంచి ఆగమాగం చేశారు. ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి.. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని జూబ్లీహిల్స్ ప్రజలను కేటీఆర్ అడిగారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం ఆపేస్తామని సీఎం బెదిరింపులకు దిగుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారు.. ఇచ్చిన ఒక్క హామీని ప్రజలు కూడా ఈ ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజల సొమ్ముకు ధర్మకర్త అంతే.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలో తెలంగాణ తెలుగుదేశం పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు జరిగాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయుడు, పలువురు పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన శ్రీనివాస్ నాయుడును పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించిందని, ఎన్నో హామీలు ఇచ్చిందని, కానీ ఒక్కటీ నెరవేర్చలేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని అన్నారు. ఎమ్మెల్యే, మంత్రి లేదా ముఖ్యమంత్రి పదవి ఏదైనా ప్రజలు పెట్టిన భిక్ష అని ఆయన



అన్నారు. అలాంటి ప్రజలను 'మీరు ఓటు వేయకుంటే ఏమీ ఇవ్వం' అని బెదిరించడమేమిటని ప్రశ్నించారు. ఈ దేశంలో ఎన్టీఆర్, ఇందిరా గాంధీలను కూడా ప్రజలు ఓడించారని గుర్తు చేశారు. అలాంటిది ప్రజలకు మూడడుగుల రేవంత్ రెడ్డి ఎంత అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి తనకు తాను చక్రవర్తిగా భావిస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాలు ఆపేస్తామని బెదిరిస్తే, అదే ప్రజలు జూబ్లీహిల్స్‌లో ఆయన తోక కట్ చేసే ఆలోచనలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఈ ఉప ఎన్నికల్లో బుద్ధి చెబుతారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన ఒక్క మంచి పని చెప్పాలని నిలదీశారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని కానీ ఒక్క పని కూడా చేయలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి అంటే ప్రజల సొమ్ముకు ధర్మకర్త అని గుర్తించాలని అన్నారు. ముఖ్యమంత్రి గారూ, మనది ఐదేళ్ల తాత్కాలిక ఉద్యోగం మాత్రమే, ఆ తర్వాత ప్రజలకు ఇష్టం లేకుంటే మనల్ని చెత్తబుట్టలో పడేస్తారని హెచ్చరించారు. ఇటీవల జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పార్టీ అభ్యర్థి మాగంటి సునీత తన భర్త గుర్తుకు వచ్చి ఏడిస్తే, దానిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేసిందని మండిపడ్డారు.

# రేవంత్ వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని దెబ్బతీశాయి

- మన సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ అవమానించారన్న బండి
- ఉగ్రవాదంపై మోదీ చర్యలను ప్రస్తావించిన బండి సంజయ్
- సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పాకిస్థాన్ గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని, సైనికుల ధైర్యసాహసాలను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.
జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఉద్దేశించి రేవంత్ రెడ్డి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మనపై దాడి చేసినా భారత్ స్పందించలేదన్న అర్థం వచ్చేలా సీఎం మాట్లాడారని బండి సంజయ్ ఆరోపించారు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన వ్యాఖ్యలు పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకు అవమానం" అని బండి సంజయ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రతి భారతీయుడు మన జవాన్ల సాహసం పట్ల గర్వపడుతున్నాడని ఆయన తెలిపారు. "ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఇది ఉగ్రవాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న కఠిన చర్యలకు ప్రతీక. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు, భారత ప్రజలకు సీఎం రేవంత్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి," అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.



# కేటీఆర్‌పై కేసు పెట్టాలి..

- కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం
- ఎన్నికల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్
- ప్రజలతో అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు వెల్లడించిన మంత్రి
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం



**తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో, ఓటర్లను కొనుగోలు చేసే ప్రయత్నం చేయడం తగదని ఆయన విమర్శించారు. "ఓటు కి 5 వేల రూపాయలు అడుక్కోండి అని చెప్పడం అక్షేపణీయం" అని వ్యాఖ్యానించిన ఆయన, ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకుని కేటీఆర్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... "హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటుకు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి కేటీఆర్‌దే. ఇప్పుడు అదే పద్ధతిలో జూబ్లీహిల్స్‌లో ప్రయత్నిస్తున్నారు. కానీ జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు. వారు డబ్బు రాజకీయాలకు లోనుకావు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తారు" అని విశ్వాసం వ్యక్తం చేశారు. "మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వంగా పనిచేస్తోంది. ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతోనే పథకాలు అమలు చేస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కి గ్యాస్, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కొత్త ఉద్యోగాల కల్పన.. ఇవన్నీ మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయి," అని తెలిపారు. అంతే కాకుండా, హైదరాబాద్ అభివృద్ధి కోసం ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, రోడ్లు, మౌలిక వసతులపై భారీగా ఖర్చు చేస్తోందని వివరించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయి కాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నాయని మంత్రి ఆరోపించారు. "బీజేపీ మూడు అంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీకి వేసిన ఓటు బీఆర్ఎస్‌కే వెళ్తుంది, బీఆర్ఎస్‌కి వేసిన ఓటు బీజేపీకే వెళ్తుంది. అందుకే జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించండి" అని ఆయన పిలుపునిచ్చారు.

# రాజ్యాంగ వ్యతిరేఖులు దేశ ద్రోహులు

**తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం**





భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ BR గవాయ్ గారి మీద దాడి జరిగితే ఈ దేశ వ్యవస్థలన్నీ ఎలాంటి చర్యలకు ఉపక్రమించకుండా మౌనం వహించి అంటరానితనాన్ని ప్రదర్శించాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు అన్నారు. జస్టిస్ BR గవాయి గారి మీద జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నుండి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం MRPS ఆధ్వర్యంలో వేలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ " BR గవాయి గారు దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగింది. గవాయి గారి స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తులు ఉంటే ఈ దాడి జరిగి ఉండేదా అని ప్రశ్నించారు. అందువల్లనే ఈ దాడిని దళితుల మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. గవాయి గారు దళితుడు కావడం వల్లనే వ్యవస్థలన్నీ మౌనం వహించాయని , కానీ అదే స్థానంలో ఉన్నత వర్గాలకు చెందిన న్యాయమూర్తి ఉంటే ఇప్పటికే స్పందించి శిక్షలు వేసే వారని అన్నారు. ఇంత కులవివక్షత పాటించడం అత్యంత అమానుషం అని అన్నారు. డిల్లీ పోలీసులు ఎందుకు ఇప్పటికీ కేసు ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు ?సుప్రీం కోర్టు సుమోటోగా కేసు ఎందుకు స్వీకరించలేదు అన్నారు ? జాతీయ మానవ హక్కుల కమిషన్ మౌనంగా ఉండిపోయింది అని ప్రశ్నించారు.ఇలాంటి పరిస్థితుల్లో దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే దళితుల ఆత్మగౌరవ ఉద్యమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చట్టప్రకారం పని చేయాలని అన్నారు.దాడులకు పాల్పడ్డ వారు దాడులను సమర్థించుకుంటుంటే ,మళ్ళీ దాడులు చేస్తామని మాట్లాడుతున్న చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు.విశ్వాసాల పేరుతో దాడులకు పాల్పడితే శిక్షలు వేయకపోవడం చట్టవిరుద్ధం అని అన్నారు." విశ్వాసాల పేరుతో, ధర్మాల పేరుతో దళితుల మీద దాడికి పాల్పడితే కేసులు పెట్టరా ? శిక్షలు వేయారా? అరెస్టులు చేయరా ? ఇదేమి న్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివక్షతను దళిత సమాజం గట్టిగా ఎదుర్కోవడానికి సిద్ధమవుతుంది అన్నారు.
దళితుల మీద దాడులకు పాల్పడితే సహించేది లేదని అన్నారు.ఇప్పటికే దేశంలో కులాంతర వివాహాలు చేసుకున్న, మీసాలు పెంచుకున్న ,స్కూళ్ళలో మంచి నీళ్ళు తాగిన దళితులను నిర్దాక్షిణ్యంగా హత్యలు చేస్తున్నారని అన్నారు. దీనికి ఎక్కడో చోట తగిన ముగింపు జరగాల్సిన అవసరం ఉంది.అందుకే జస్టిస్ బిఆర్ గవాయి గారికి న్యాయం జరగాలని జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ లో జరుగుతున్న దళితుల ఆత్మ గౌరవ పోరాటం కేవలం అరంభం మాత్రమే ఇక జాతీయ స్థాయిలో ఉద్యమం ఉదృతం చేస్తామని అన్నారు. ఈ నెల 17 న ఛలో డిల్లీకి పిలుపునిస్తున్నామని , దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున దళితులను సమీకరించి దళిత ఆత్మ గౌరవ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు.జస్టీస్ గవాయి గారి విషయంలో రాజకీయ పక్షాల వైఖరి ద్వంద్వ విధానంతో ఉందని అన్నారు. ఇది రాజ్యాంగం మీద దళితుల మీద దాడి అని ఖండించిన రాజకీయ పక్షాలు నేరస్తుడి మీద కేసులు పెట్టాలని , శిక్షించాలని ఎందుకు డిమాండ్ చేయలేదు అని అన్నారు. ఈ ద్వంద్వ వైఖరిని మా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గవాయి గారి మీద దాడి దళితుల మీద, రాజ్యాంగం మీద , న్యాయవ్యవస్థ మీద జరిగినా దాడిగా భావించి జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్ళు దేశభక్తులు , రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్ళు దేశ ద్రోహులు అని అన్నారు. ధర్మాలు మమ్మల్ని పశువుల కన్నా హీనంగా చూస్తే రాజ్యాంగం మమ్మల్ని మనుషులుగా గుర్తించింది.రాజ్యాంగ రక్షణ కోసం ,దళితుల మీద దాడులు ఎదుర్కోవడం కోసం ఇక సిద్ధమవుతాం అందులో భాగంగా నవంబర్ 17 న ఛలో డిల్లీకి దళితులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో MRPS జాతీయ అధ్యక్షులు డా.మున్నంగి నాగరాజు మాదిగ MRPS తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ , కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు నరసప్ప మాదిగ , తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు లోకేష్ మాదిగ , మహారాష్ట్ర అధ్యక్షులు అజిత్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర నేత జాన్సన్ మాదిగ , ఉత్తరాఖండ్ రాష్ట్ర అధ్యక్షులు ఆశిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పంట పెట్టుబడి రుణాలు రీ షెడ్యూల్ చేయాలి

- తడిసినధాన్యం కొనుగోలు చేయాలి
- విపత్కర పరిస్థితిని కేంద్రం జాతీయ విపత్తుగా ప్రకటించాలి
- రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



**తెలంగాణబ్యూరో, ప్రజాస్వరం**


రాష్ట్రంలో మొంథా తుఫాన్ తో వ్యవసాయరంగం అతలాకుతలం అయ్యిందని, రైతులు ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారని కరీఫ్ పంట కాలానికి రైతులు పెట్టుబడి కింద తీసుకున్న రుణాలు రీ షెడ్యూల్, రీ స్ట్రక్చర్ చేయాలని రైతు కమిషన్ ప్రభుత్వాన్ని కోరింది. రైతులను ఆదుకోవాలని కోరుతూ రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు కేవీఎన్ రెడ్డి, ఎం.సునీల్ శనివారం సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన భాద్యతగా కేంద్రానికి తెలంగాణాలో ఉన్న విపత్కర పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరాలన్నారు. ఈ వానాకాలం రాష్ట్రంలో వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ పంటలు బాగా పండినప్పటికీ ఈ వర్షాకాలం మొదలైనప్పటి నుంచి మొంథా తుఫాను వచ్చేవరకు 20 నుంచి 25 రోజులు మినహాయించి మొత్తం సీజన్ అంతా భారీ వర్షాలు కురిశాయన్నారు. దీనికి తోడు మొంథా తుఫాను ప్రభావంతో వివిధ ధశలో ఉన్న పంటలు సైతం పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వరంగల్ జిల్లాలో 41.5 సెంటిమీటర్ల వర్ష పాతం నమోదైందన్నారు. ఈ పరిస్థితులలో గ్రామాల్లో రైతులు ఇప్పటికే కోసిన పంటను ఆరబోసుకోగా కొంత నీటి పాలైందని, మరికొంత మొలకెత్తిందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి సాకుకు పెట్టుబడి ఎక్కువ అయిందని, తీరా ఏరే సమయానికి వర్షం వచ్చి రైతులను ఆగం చేసిందన్నారు. ఒక్క సారి కూడా పత్తి ఏరిన దాఖలాలు లేవు అని, మొక్కజొన్న, సోయా పంట పరిస్థితి కూడా అంతే అన్నారు. నష్టపోయిన పంటకు నష్టపరిహారం ఇవ్వాలని రైతుల నుంచి కమిషన్ కు విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పత్తిని తేమ శాతం మినహాయించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాద్వారా కొనుగోలు చేయాలని కోరారు. తడిసిపోయిన ధాన్యాన్ని కోళ్ళ ఫారాల వాళ్ళు కొనడానికి సిద్ధంగా ఉన్నారని, దీనికి తగిన ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వేరుశనగ పంట భారీగా నష్టం జరిగిందని, ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం పెసర, మినుము, కుసుమ, నువ్వులు మొదలైనవి విత్తనాలు సబ్సీడీ పైన సరఫరా చేసి ఆదుకోవాలని కోరారు.

# వేగంగా పెరుగుతున్న జీర్ణకోశ వ్యాధులు

- వైద్యుల హెచ్చరిక

**సికింద్రాబాద్, నవంబర్ 01 (ప్రజాస్వరం):**

దక్షిణ భారతదేశంలో జీర్ణకోశ వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరించారు. యశోద హాస్పిటల్స్-సికింద్రాబాద్ ఆధ్వర్యంలో యశోద గ్యాస్ట్రోఎంటరాలజీ కాన్ఫరెన్స్-2025 హోటల్ మరిగోల్డ్ లో ప్రారంభమైంది. సదస్సును డా. పవన్ గోరుకంటి ప్రారంభించారు.అధునాతన ఎండోస్కోపీ, ఇంటర్వెన్షనల్ అల్ట్రాసౌండ్ విధానాలు యువ వైద్యులకు ఉపయోగకరమని ఆయన అన్నారు.డా. రవి శంకర్ మాట్లాడుతూ..ప్రతి 10 మందిలో 7 మందికి ఏదో ఒక గ్యాస్ట్రో సమస్య ఉంది. GI కేసులు యువతలో వేగంగా పెరుగుతున్నాయి అని తెలిపారు. రెండు రోజుల ఈ సదస్సులో 500 మందికి పైగా గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు పాల్గొన్నారు.



# ఆరు గ్యా రెంటీలా పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది.

- మాజీ ఉపసభపతి. యం. పద్మదేవేందర్ రెడ్డి.

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 01(ప్రజాస్వరం):**

ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మాజీ ఉపాసభాపతి ఎం పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా మాజీ ఉపసభాపతి యం. పద్మ దేవేందర్ రెడ్డి, పార్టీ ప్రజా ప్రతినిధులు, శ్రేణులతో కలసి ప్రత్యేక వ్యూహాలతో ప్రచార పర్వాన్ని సాగిస్తున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ.. ఇంటింటికి తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తూ ముందుకు వెళ్ళుతున్నారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్ లోని సుల్తాన్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఐరన్ షాపులో రజక మహిళలతో మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రజక మహిళలు మాట్లాడుతూ... కెసిఆర్ హయాంలో మాకు ఉపాధి కల్పించి రజకులకు ఐరన్ షాపుల ఫ్రీ కరెంట్ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావడం వలన మళ్ళీ ప్రజలకు కష్టాలు మొదలు అయ్యాయని పేర్కొన్నారు. మా షాపులకు ఫ్రీ కరెంటు కట్ చేసి బిల్లు కొడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో చేసిన మోసాలను ప్రజలకు గుర్తు చేస్తూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ పాలన గురించి తెలియజేసారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు గాలికి వదిలేసిన హామీలను ప్రజలకు వివరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు అంది సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ప్రజలకు కష్టాలు నెలకొల్పిందని గుర్తు చేశారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామన్నారు, పెన్షన్ పెంచుతామని మోసం చేశారనీ ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రజల పొట్ట కొట్టిందని రజక సోదరులకు కెసిఆర్ ప్రభుత్వం ప్రతి ఐరన్ షాప్ కు కరెంటు ఫ్రీగా ఇచ్చామని గుర్తు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ మాగంటి సునీత గోపినాథ్ ను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ ప్రచారంలో స్థానిక నాయకులతో పటు మెదక్ నాయకులు అహ్మద్, లింగా రెడ్డి, జుబేర్ అహ్మద్, కుమార్ యాదవ్, రాజ్ కుమార్, నరేష్, రంజిత్, లడ్డు తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టు రాములు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- మంచి పాత్రికేయుడు దూరమవడం బాధాకరం
- ప్రభుత్వం నుండి ఏ సహాయమైనా అందేలా చూస్తా
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి
- జర్నలిస్టు రాములు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎలుగంటి

**రంగారెడ్డి జిల్లా నవంబర్ 01(ప్రజాస్వరం):**



గుండెపోటుతో మరణించిన జర్నలిస్టు రాములు కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి ప్రభుత్వం నుండి సాహయమైనా అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండలానికి చెందిన ఆంధ్ర ప్రభ సీనియర్ జర్నలిస్టు కడమూరు రాములు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకుని ఆయన తిరుమలాపూర్ గ్రామానికి వచ్చి రాములు భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. రాములు మంచి జర్నలిస్టు అని ఆయన పేర్కొన్నారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని కుమారులకు సూచించారు. రాములు కుటుంబానికి ఏ సహాయం అవసరమైన చేయడానికి ముందుంటానని చెప్పారు. ప్రభుత్వం నుండి కూడా రాములు కుటుంబానికి సహాయం అందేలా ప్రత్యేక చొరవ తీసుకుని కుటుంబాన్ని ఆదుకుంటానని తెలిపారు. ఏ కష్టమొచ్చినా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా తన సహాయం అందిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం





**శామీర్‌పేట, నవంబర్ 1(ప్రజా స్వరం) :**

క్షేత్ర దినోత్సవంలో భాగంగా శనివారం అలియాబాద్ గ్రామంలో ముద్దం సంజీవ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తంలో భాగంగా రైతులకి ఇచ్చిన ఎంటియు 1010 ఫౌండేషన్ విత్తనం తీసుకున్న మండల రైతులకి సొంత విత్తన అభివృద్ధిలో తీసుకోవాల్సిన మెళకువలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి చంద్రకళ, అసిస్టెంట్ డైరెక్టర్ మేడ్చల్ వెంకట్ రాంరెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సుధీర్, రవి, రైతులు జగన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్ తునికి భిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి.రమేష్, సుధాకర్ రెడ్డి, హరిశంకర్ గౌడ్, బండి రాంరెడ్డి, కుంట మల్లేష్ తదితర రైతులు పాల్గొన్నారు.



# రోడ్డు పనులు చేపట్టండి

**జవహర్ నగర్, నవంబర్ 1, ప్రజాస్వరం :**

జవహార్ నగర్ ఫైరింగ్ రేంజ్ కమాన్ నుండి జీకే ప్రైడ్ మీదుగా ఆర్మీ హనుమాన్ దేవాలయం వరకు పూర్తిగా రహదారి ధ్వంసమై వాహనదారుల ఇబ్బందులపై నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ శనివారం జవహర్ నగర్ బిజెపి పచ్చిమ శాఖ అధ్యక్షులు కమలాకర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు నాయకులు రోడ్డుపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ రోడ్డు సమస్య విషయంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జవహర్ నగర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో విన్నవించగా సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం జిహెచ్ఎంసి అధికారులతో చర్చించగా జిహెచ్ఎంసి అధికారు ఆర్మీకి చెందినదని మాకు సంబంధం లేదు అని డొంక తిరుగుడు మాటలు చెబుతారు. కానీ ఇదే రోడ్డు నుంచి మిషన్ భగీరథ పైప్లైన్ మరియు పక్కనే ఉన్న చెరువు నాలా కొరకు కల్వర్టు కట్టడానికి మాత్రం ఎలాంటి అడ్డురాదు. కానీ రోడ్డును మాత్రం అభివృద్ధి చేయమంటే ఇది ఆర్మీకి సంబంధించినది రోడ్డు అని సమాధానం దాటవేయడం దారుణం అన్నారు. రోడ్డుకు ఇరువైపులా గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు అపార్ట్మెంట్లకు పర్మిషన్ లు ఇస్తూ తద్వారా ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారికంగా టాక్స్ లు వసూలు చేస్తున్న జిహెచ్ఎంసి, రాష్ట్ర ప్రభుత్వం ఈ రోడ్డును అభివృద్ధి చేయడంలో అడ్డంకులను సాకుగా చూపడం సిగ్గుచేటు అన్నారు.నిజానికి ఈ రోడ్డులో కేవలం ఆరు మీటర్లు మాత్రమే ఆర్మీకి చెందినది, మిగిలింది మొత్తం జిహెచ్ఎంసి అంటే స్థానిక రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంది. అంటే దాదాపు 20 ఫీట్లు వదిలేస్తే ఇరువైపులా 40 ఫీట్లు 40 ఫీట్లు దాదాపు 100 ఫీట్లు రోడ్డు వెడల్పు చేసి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి అధికారులపై ఉందని గుర్తు చేశారు. ఇకనైనా జిహెచ్ఎంసి అధికారులు , ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి రోడ్డు అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రంగుల శంకర్ నేత, రాష్ట్ర బిజెవైఎం కార్యదర్శి ఉడుత సంతోష్ గుప్తా, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి ముత్యం సుజాత, జిల్లా బిజెపి కార్యదర్శి కుర్ర పుణ్యరాజు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు మరాఠి బాబు, స్థానిక జవహర్ నగర్ బిజెపి ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల యాదగిరి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కోమకుల రాజు, మాజీ ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, బిజెపి కార్యదర్శి నవీన్ కురుమ, కిసాన్ మోర్చా అధ్యక్షులు కొంపెల్ల చంద్ర శేఖర్, ఉపాధ్యక్షులు రవి ముదిరాజ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ రెడ్డి, బీజేవైఎం కార్యదర్శి ఇళయ్ పటేల్, నాయకులు గురుమూర్తి, గిరిజన మోర్చా నాయకులు రామ్ లాల్ నాయక్, బిజెపి కార్యవర్గ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణంపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమీక్ష

**దౌల్తాబాద్, నవంబర్ 01 (ప్రజాస్వరం) :**

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గంలోని రోడ్ల అభివృద్ధి పనుల పురోగతిపై శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, రోడ్లుభవనాల శాఖ అధికారులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా పనులు నిర్వహించాలని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైన రహదారులను ప్రాధాన్యతా క్రమంలో మరమ్మతు చేయాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ రోడ్ల అభివృద్ధికి HAM పద్ధతిలో రూ.30 కోట్లు 62 లక్షలు ఇటీవల మంజూరైనట్లు తెలిపారు. అదనంగా మరో రూ.30 కోట్ల నిధులతో 25 రోడ్లను ప్రతిపాదించినట్లు వివరించారు. నియోజకవర్గంలో ఇంకా అభివృద్ధి చెందని రోడ్లను గుర్తించి, మరో రూ.20 కోట్ల వ్యయంతో 30 రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎనగుర్తి-శిలాజి నగర్, మొండిచింత-బేగంపేట వరకు గల ఆర్అండ్బీ రోడ్ల పునరుద్ధరణకు రూ.67 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు. హబ్సీపూర్-దుబ్బాక వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం కోసం 40 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సమీక్షా



సమావేశంలో ఆర్అండ్బీ ఇఈ నాయుడు, డీఈ వెంకటేష్, పంచాయతీ రాజ్ డీఈలు విజయ్ ప్రకాష్,సూర్య ప్రకాష్,ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.



# తహసీల్దార్‌కు సన్మానం

**శామీర్‌పేట, నవంబర్ 1(ప్రజా స్వరం) :**

మూడుచింతలపల్లి మండల నూతన తహసీల్దార్‌గా గురువారం సుచరిత బాధ్యతలు స్వీకరించారు. గతంలో కాప్రా మండల తహసిల్దార్ విధులు నిర్వహించిన సుచరిత బదిలీపై మూడుచింతలపల్లి మండల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం శనివారం మూడు చింతలపల్లి మాజీ సర్పంచ్ వంగ పద్మ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి నూతన ఎమ్మార్వో సూచరతి కి బొక్కే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మండలంలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ... మండలంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు. మండలంలోని రెవెన్యూ భూ సంబంధిత పనుల కోసం ప్రజలు, రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ర్యాకల శ్రీకాంత్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ర్యాకల రాజేంద్రప్రసాద్ గౌడ్, హరిహర దేవాలయ సభ్యులు మేడిపల్లి బాల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, నాయకులు హరిబాబు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.




# పయనీర్ కంపెనీ వరి కోతకాల దినోత్సవం

**దౌల్తాబాద్, ప్రజాస్వరం :**

మండల పరిధిలోని నర్సంపేట శేరిపల్లి గ్రామానికి చెందిన రైతు కనకయ్య పొలంలో పయనీర్ కంపెనీ రూపొందించిన నూతన వరి రకం 27పి39 పై కోతకాల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలైన బందారం,దీపాయంపల్లి, మాచనపల్లి, పాటు తదితర ప్రాంతాల నుండి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రైతులు ప్రత్యక్షంగా పంటను పరిశీలించి, మొక్కల పొడవు, తుది ఆకారం, ధాన్య నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారు. చాలా మంది రైతులు "ఈ వంగడం రకం ఇతర రకాల కంటే రోగాలను తట్టుకొని, మంచి దిగుబడి ఇస్తుంది" అని అభిప్రాయపడ్డారు.

**పయనీర్ కంపెనీ గురించి వివరాలు...**

పయనీర్ కంపెనీ భారతదేశంలో చాలా సంవత్సరాలుగా రైతుల పక్షాన పనిచేస్తున్న ప్రముఖ విత్తన కంపెనీ. ఈ కంపెనీ అమెరికాలో ప్రారంభమై, ప్రపంచవ్యాప్తంగా నాణ్యమైన విత్తనాలు అందిస్తోంది. తెలంగాణలో, ముఖ్యంగా మెదక్, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో వేలాది మంది రైతులు పయనీర్ విత్తనాలతో పంటలు సాగు చేస్తున్నారు.

# హలో మాల - చలో ఢిల్లీ

**దౌల్తాబాద్ నవంబర్ 01 ( ప్రజాస్వరం) :**

రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26 న నిర్వహించడం జరుగుతుందన్నారు. మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షించాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ కాల్వ నరేష్, సిద్దిపేట జిల్లా మాల మహానాడు నాయకులు మండల యాదగిరి, పుట్ట రాజు,రాయపోల్ మండల అధ్యక్షులు సొక్కం స్వామి, నాయకులు కనకస్వామి, బొల్లం రాజేష్, రాంపల్లి స్వామి, తూర్పు శ్రావణ్, సొక్కం సుధాకర్,పుట్ట కరుణాకర్,రాంపల్లి లింగం,మన్నే సన్నీ,బ్యాగరి నవీన్, బాలకృష్ణ, విష్ణు, అజయ్, భారత్,రాజు, విక్రమ్, బైండ్ల నరేష్,గొల్లపల్లి ప్రేమ్ కుమార్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడి ఓడిన యువకుడు

**దౌల్తాబాద్, నవంబర్ 1 (ప్రజాస్వరం) :**

మండల కేంద్రమైన దౌల్తాబాద్ పట్టణానికి చెందిన యువకుడు పుట్ట శ్రీకాంత్ (30) బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో దీర్ఘకాలంగా పోరాడి చివరికి శనివారం తుది శ్వాస విడిచాడు. శ్రీకాంత్ హైదరాబాద్‌లో ప్రైవేట్ సంస్థలో పనిచేస్తూ కుటుంబాన్ని ఆదుకుంటూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలు తలెత్తడంతో వైద్యులను సంప్రదించగా, ఆయనకు బ్లడ్ క్యాన్సర్‌గా నిర్ధారణ అయింది. అప్పటి నుంచి చికిత్స పొందుతూ కుటుంబసభ్యులు, స్నేహితుల ఆశలతో జీవన పోరాటం కొనసాగించాడు. అయితే చికిత్స ఫలించకపోవడంతో ఆయన ప్రాణాలు విడిచాడు. యువ వయస్సు



లోనే ప్రాణాలు కోల్పోవడం పట్ల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. కుటుంబసభ్యులు కన్నీటి పర్యంతమవుతున్నారు. బాధలో మునిగిన గ్రామస్థులు శ్రీకాంత్ సేవాభావాన్ని, మానసిక ధైర్యాన్ని గుర్తుచేసుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

**దౌల్తాబాద్, నవంబర్ 01 (ప్రజాస్వరం) :**

దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామ పొలిమేర సమీపంలో శనివారం రాత్రి ఘోర ప్రమాదం జరిగింది. మండలంలోని పెద్ద చెప్పాలా గ్రామానికి చెందిన సత్తయ్య గౌడ్ ద్విచక్ర వాహనంపై దొమ్మాట గ్రామానికి వచ్చి సొంత పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా వాహనం అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా గాయపడిన సత్తయ్య గౌడ్‌ను సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## జూబ్లీహిల్స్ ప్రచారంలో పొంగులేటి,కోరం, తో పాటు పాల్గొన్న మల్లి బాబు యాదవ్

**ఖమ్మం,నవంబర్ 1 (ప్రజాస్వరం):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రచారానికి కేవలం 9 రోజులు మాత్రమే ఉన్నందున అధికార ప్రతిపక్ష పార్టీల ప్రచారం ఉధృతంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఖమ్మం జిల్లా నుండి అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అఖిలభారత యాదవ మహాసభ నాయకులు భారీ ఎత్తున పాల్గొని జూబ్లీహిల్స్ రేహమత్ నగర్, ఇందిరానగర్ కృష్ణానగర్ యూసఫ్ గూడ ప్రాంతాలలో, శనివారం నాడు ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ జెడ్పిటిసి , అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు. నవీన్ యాదవ్ గెలుపు నామినేషన్ వేసిన రోజే ఖాయమైందని, అత్యధిక మెజారిటీ లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నామని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మోసాలతో అవినీతికి పాల్పడిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ను ఏటీఎంగా వాడుకుందని, తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలో కి వచ్చి ప్రజలను నిలువు దోపిడీ చేసి, మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని, ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఇచ్చిన మాటకు కట్టుబడి 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని, సానుభూతితో ఓట్లు వేయడం వలన ఎలాంటి ప్రయోజనం ఉండదని, స్థానికతకు అభివృద్ధికి ఓటు వేయాలని పొంగులేటి, కోరం ఓటర్లను అభ్యర్థించారు. రాజకీయాలు పార్టీలు వర్గాలకతీతంగా ప్రతి యాదవుడు నవీన్ యాదవ్ కు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె గౌస్, జానీ బాయ్,బడే సాబ్, బార్ల బాబురావు కొప్పుల శ్రీనివాసరావు, పుట్టా ఉపేందర్, చిన్న వెంకటరమణ, పల్లెబోయిన శ్రీనివాస్, శేఖర్, వరదబోయిన నరసింహారావు ప్రతాప్ సాయి యాదవ్, చిలకల రామకృష్ణ దేగల రాజు చిలకల వెంకటేశ్వర్లు, పద్మా యాదవ్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## కష్ట కాలంలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- **అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**వనపర్తి,నవంబర్ 1 (ప్రజాస్వరం):**

రైతులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకుని, నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ తెలిపారు. శనివారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన రైతు ఆర్ చంద్రయ్య కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్కును అదనపు కలెక్టర్ అందజేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా, కోతకోట మండలం చెందిన ఆర్. చంద్రయ్య అనే రైతుకు సంబందించిన రైతు 25 మేకలు ఆగష్టు 7న, గులికల మందు తినడం వల్ల దురదృష్టవశాత్తు చనిపోగా, ఆయన ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకున్నరన్నారు. రైతు వినతిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వ తరపున రైతుకు రూ.1.5 లక్షల సి.ఎం.ఆర్.ఎఫ్ మంజూరు చేయించి చెక్కును అందజేసినట్లు తెలిపారు.




# కార్పొరేషన్‌కి కార్పొరేటర్ కన్నా... కన్నాం..!

- **జీవీఎంసీ జోన్-8 ప్రహ్లాదపురం లో కార్పొరేటర్ దందాలు – ఆదాయానికి భారీ గండి..!**

**విశాఖపట్నం,నవంబర్ 1(ప్రజాస్వరం):**

విశాఖపట్నం నగర ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశించిన కార్పొరేటర్ పదవి, కొందరి చేతుల్లో అవినీతి, అక్రమ వ్యాపారాల సాధనమైపోయింది. జీవీఎంసీ జోన్ 8 పరిధిలోని ప్రహ్లాదపురం ప్రాంతంలో, ఓ కార్పొరేటర్ అక్రమ బహుళ అంతస్తుల కమర్షియల్ కట్టడాన్ని నిర్మిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.




**కార్పొరేషన్ ఆదాయానికి గండి**

జీవీఎంసీకి కోట్లు ఆదాయం వచ్చే స్థలాన్ని అక్రమంగా ఆక్రమించి, అనుమతి లేకుండా నిర్మాణం కొనసాగిస్తున్న ఈ కార్పొరేటర్, ప్రజల విశ్వాసాన్ని పణంగా పెట్టాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన పన్నులు, ఫీజులు, అనుమతి రుసుములు అన్నీ మింగేసి ప్రైవేట్ లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారులు ఆట బొమ్మలా మారిపోయారా?**

టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కాగితాలపై మాత్రమే చర్యలు తీసుకుంటున్నట్టు నటిస్తుండగా, కార్పొరేటర్ మాటే వేదమై, అన్ని నియమాలు కూల్చిపారేస్తున్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రభుత్వానికే నష్టం కలిగించే ఈ మున్సిపల్ సిబ్బంది, కార్పొరేటర్‌కు వందనం చేస్తూ కూర్చోవడమే వారి పని అయిపోయిందని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**గతంలోనూ క్రిమినల్ కేసులు..!**

ఈ కార్పొరేటర్‌పై గతంలోనే అనేక పోలీస్ కేసులు, అక్రమ వ్యాపారాల ఆరోపణలు ఉన్నప్పటికీ, రాజకీయ పలుకుబడి, స్థానిక ప్రభావం వలన ప్రతిసారీ తప్పించుకుంటున్నారని సమాచారం. పదవిని అడ్డుపెట్టుకొని క్రిమినల్ దందాలకు అండగా నిలబడడం, జీవీఎంసీని తన చేతిలో ఉన్నట్టు నడపడం, నిబంధనలపై ఎగతాళి చేయడం ఇప్పుడు బహిరంగ రహస్యం అయింది.

**ప్రజల డిమాండ్ – కలెక్టర్ తక్షణ చర్యలు!**

ప్రజల విశ్వాసాన్ని దోచుకొని అక్రమాలకే మార్గం చూపుతున్న ఈ కార్పొరేటర్‌పై విశాఖపట్నం జిల్లా కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్ తక్షణమే విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని స్థానికులు, మేధావులు డిమాండ్ చేస్తున్నారు.

**జీవీఎంసీ లోపలి అవినీతి రహస్యం బహిర్గతం కావాలి**

జీవీఎంసీ అధికారుల్లో కొందరు రాజకీయ ఒత్తిళ్లతో, కొందరు లంచాల వలలో, ఇలాంటి అక్రమాలను కనుగొనకపోవడమే కాదు, నేరుగా ఆశీర్వదిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారు.ఇది కొనసాగితే నగర పాలననే అవినీతి పాలనగా మార్చేస్తారనే హెచ్చరికలు వెలువడుతున్నాయి.

**ముగింపు మాట:**

ప్రజల కోసం ఉండాల్సిన కార్పొరేషన్, ప్రజల సొమ్ముతో ఉండాల్సిన కార్పొరేటర్లు,ఇప్పుడు ప్రజలే మోసపోతున్నారు..! కార్పొరేషన్ కాపాడటానికి చర్యలు తీసుకోకపోతే, అవినీతి దంతాలు మరింత లోతుగా పాతుకుంటాయి.



## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్

**వలిగొండ,నవంబర్ 1(ప్రజాస్వరం):**

భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనీ వెల్వర్తి గ్రామానికి చెందిన సుంకోజు ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు, సమాచారం తెలిసిన వెంటనే AJR ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి 5000/వేలరూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది కార్యక్రమంలో,వెల్వర్తి గ్రామ నాయకులు,ఏజె ఆర్ టీంసభ్యులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో నూతన నాయకుల సమావేశం

- **జిల్లా అధ్యక్షులు అరుణ ఆధ్వర్యంలో నూతన సభ్యులకు సన్మానం**
- **ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా**
- **రాజ్యాధికారం సాదించే దిశగా పార్టీని బలోపేతం చేయాలని సూచన**

**కరీంనగర్,నవంబర్ 1 (ప్రజాస్వరం):**



కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ ఆధ్వర్యం లో జిల్లాలో టీఆర్పీ పార్టీ వివిధ విభాగాలలో నూతనంగా నియమించబడ్డ అధ్యక్షులను ప్రధాన కార్యదరుషులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరై నూతన సభ్యులైనటువంటి జిల్లా కార్యదర్శి చాంద్ పాషా, జిల్లా మహిళ కార్యదర్శి విజయ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి పోలు సబిత, జిల్లా యూత్ అధ్యక్షులు గుడెల్లి రాకేష్, ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, కరీంనగర్ టౌన్ అధ్యక్షులు ఆర్షద్ బిన్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, టౌన్ మహిళ అధ్యక్షులు జింక లావణ్య ను శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు అరుణతో కలిసి నూతన సభ్యులను సన్మానించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యాధికారం సాదించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని తెలిపాడు. టీఆర్పీ పార్టీ కరీంనగర్ జిల్లాలో గ్రామ వ్యాప్తంగా బలపడేటట్టు అందరూ కలిసి కృషి చేయాలని సూచన చేశారు. మనమెంతో మనకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లి అగ్రవర్ణాల దోపిడీని అరికట్టాలని అందుకు గాను మీరంతా పార్టీ సైనికులై కష్టపడాలని తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు అందరూ పార్టీ బలోపేతానికి ముందు వరుసలో ఉండాలని అఖిల్ పాషా సూచన చేశాడు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు బూత్కూరి మధు,ఓర్సు రాజు,సమ్మయ్య, గణేష్,వాజిద్,మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి మార్కెట్ యార్డులో మొక్కల కొనుగోలు ప్రారంభం

- **రైతు పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం - బండారు శ్రీనివాస్ గౌడ్**

**వనపర్తి ,నవంబర్ 1 (ప్రజాస్వరం):**





రాష్ట్రవ్యాప్తంగా రైతు పక్షపాతిగా నిలుస్తూ గిట్టుబాటు ధరకు పంటలను కొనుగోలు చేస్తున్న ఏకైక పార్టీగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎదిగిందని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని చిట్యాల రోడ్డులో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచనలతోరైతులకు ఎప్పటికప్పుడు అండగా ఉంటూ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. పంటల కొనుగోలు విషయంలో రైతు నష్టపోకుండా గిట్టుబాటు ధర చెల్లించడం కాంగ్రెస్ ప్రభుత్వ విధానం” అని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన మొక్కలను నేరుగా గిట్టుబాటు ధరకు కొనుగోలు చేస్తున్నామని ఆయన వివరించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని, గత యాసంగి, ఖరీఫ్ సీజన్లలో కూడా రైతుల ధాన్యాన్ని ప్రభుత్వం సమయానుసారం కొనుగోలు చేసి, రైతుల ఖాతాల్లోనే నేరుగా డబ్బులు జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తుచేశారు. “వరి ధాన్యం మాత్రమే కాదు, మొక్కల కొనుగోలు కూడా వనపర్తిలో ప్రారంభించి రైతు సంక్షేమం పట్ల కాంగ్రెస్ నిబద్ధతను నిరూపించింది. ప్రభుత్వంపై అనవసర ఆరోపణలు చేసే ఇతర పార్టీలు రాజకీయ బురద వేయడం మానుకోవాలి,” అని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. తడిసిన ధాన్యం కొనుగోలు కోసం మార్కెట్ యార్డులో అధునాతన యంత్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. “రైతులకు ఎక్కడా మోసం జరగకుండా తడచిన ధాన్యాన్ని కూడా పూర్తిగా కొనుగోలు చేయడం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రైతు కష్టానికి విలువ ఇవ్వడం కాంగ్రెస్ ధ్యేయం,” అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ చంద్రమోహన్, చిట్యాల సింగిల్ విండో చైర్మన్ చిట్యాల వెంకట్రావు, వైస్ చైర్మన్ నందిమల్ల తిరుమలయ్య,సూపర్వైజర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా మ్యాపింగ్ వేగవంతం చేయండి

- **అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్.**

**వనపర్తి,నవంబర్ 1(ప్రజాస్వరం):**




ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెండింగ్‌లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వనపర్తి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఈ వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2002లో చేసిన ఎస్.ఐ.ఆర్ ఆధారంగా 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను మరో రెండు రోజులలో పూర్తి చేయాలని సూచించారు. బూత్ లెవెల్ అధికారులను పూర్తిస్థాయిలో యాక్టివేట్ చేసి వేగంగా పని జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ఫారం 6, 7, 8 పెండింగ్‌లో ఉన్న అప్లికేషన్లను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం భాగంగా 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్‌ను మరింత వేగవంతంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఇంకా బీఎల్ఓ యాప్‌లో లాగిన్ కాని బీఎల్ఓల జాబితా తయారు చేసి వారిని వెంటనే యాక్టివేట్ చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్,తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- **ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుంది.**
- **జిల్లా ఆదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**వనపర్తి,నవంబర్ 1 (ప్రజాస్వరం ):**



ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అన్నారు. శనివారం కొత్తకోట మండల పరిధిలోని కానాయిపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. కాబట్టి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలియజేశారు. వరి ధాన్యం విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు నిర్వాహకులు సహకరించాలని సూచించారు. రైతులు పంట తెచ్చిన రోజు రిజిస్టర్లలో ఏ రోజు తెచ్చారు, తెచ్చినప్పుడు ఎంత తేమశాతం ఉంది అనే వివరాలను నమోదు చేసుకుని, సీరియల్ నెంబర్ల వారీగా కొనుగోలు చేసి పంపించాలన్నారు. బరువు కొల్చే యంత్రాలు, తేమ యంత్రాలు అందుబాటులో ఉంచుకొని ఎప్పటికప్పుడు ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డి ఎం జగన్ మోహన్, డి సి ఓ రాణి ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఆదిసాయికుమార్ శంబాల ట్రైలర్ విడుదల


ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమ శివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.

# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?

టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్`ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో పలు బడా హీరోలతో సినిమాలు తెరకెక్కించే ప్రణాళికలో ఉన్న ఆయన, ఈసారి బాలీవుడ్ వైపు దృష్టి సారించారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్‌తో భారీ చిత్రాన్ని నిర్మించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బడ్జెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్`ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.









# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సెర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ`సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల

నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వందర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండిరటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.





# కథ పాతదే అయినా..జాతర కొత్తది

ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండిరచి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు ?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.

కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీ ప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని..

తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి..గట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999